క్లుప్తంగా

కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



మురికినీటిని పారబోస్తున్న మున్సిపల్ కమిషనర్ మమ్మద్ నియాజ్

సుల్తానాబాద్: స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించినప్పుడే సాధ్యమవుతుందని మున్సిపల్ కమిషనర్ మమ్మద్ నియాజ్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు (సుగ్లాంపల్లి, శ్రీరాములపల్లి)లో 100రోజుల ప్రణాళికలో భాగంగా శానిటేషన్, మిషన్ భగీరథ మంచినీటిని బుధవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ స్వచ్ఛతపై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం మున్సిపల్ కార్మిక సిబ్బంది చేస్తున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. మేనేజర్ అలిమొద్దీన్, ఇరాజ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్‌కు సన్మానం



రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేటకు చెందిన మంద చరణ్ అనే ఆర్మీ జవాన్‌కు మంగళవారం రాత్రి గ్రామ యువకులు సన్మానించారు. కొలిపాక మధుకర్‌రెడ్డి, కరివేద శ్రీనివాస్‌రెడ్డి, పుట్ట శ్రీనివాస్‌యాదవ్, తాటి కొమురయ్య, ఆముల పెద్ద శ్రీనివాస్, బండి తిరుపతిగౌడ్, మేర్గు రమేశ్‌గౌడ్, బండి మహేశ్‌గౌడ్, చింతపువ్వు తిరుపతి, తమ్మనవేణి శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్‌లో ఏవో ప్రత్యూష ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. పెద్దాపూర్‌ను ప్రకృతి వ్యవసాయ పథకం కింద ఎంపిక చేశారని ఆమె తెలిపారు. ఏవో మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకం తగ్గించి, భూసారం పెంచే సేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు. మట్టి నమూనాలు సేకరించి తేలుకుంట రైతువేదికలో నమోదు చేసుకోవాలన్నారు. ఏఈవో కిరణ్మయి, రైతులు ఉన్నారు.

విత్తన, ఎరువుల దుకాణాలు తనిఖీ



తనిఖీ చేస్తున్న అధికారులు

జూలపల్లి: మండల కేంద్రంలోని విత్తన, ఎరువులు, పెస్టిసైడ్ దుకాణాలను మండల వ్యవసాయాధికారి ప్రత్యూష బుధవారం పోలీసులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పత్తి విత్తనాలు, ఎరువుల బిల్లులు, స్టాకు రిజిస్టర్లను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నాణ్యమైన విత్తనాలు విక్రయించి, రశీదులు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం నిషేధించిన కలుపు మందు గ్లైఫోసెట్, బీజీ-3 పత్తి విత్తనాలు అమ్మొద్దని పేర్కొన్నారు. తనిఖీల్లో కానిస్టేబుళ్లు రాజేందర్, మనోహర్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం కోసం పడిగాపులు



క్యూలో నిల్చున్న మహిళలు

ముత్తారం: మండలంలోని హరిపురంలో బుధవారం రేషన్ బియ్యం కోసం మహిళలు ఎండలో పడిగాపులు కాశారు. పోతారం రేషన్ డీలర్ గ్రామానికి దూరం అవడంతో హరిపురంలో ఓ గదిని అద్దెను తీసుకొని ప్రతీనెల రేషన్ ఇస్తున్నాడు. మూడునెలల సన్నబియ్యం ఒకసారి ఇవ్వడంతో జనాలు అధిక సంఖ్యలో వచ్చారు. దీంతో మహిళలు ఎండ తీవ్రతకు తట్టుకోలేక సంచులు, చీర కొంగులు తలకు అడ్డు పెట్టుకొని గంటల తరబడి వరుసలో నిలబడ్డారు. నీడకు టెంట్, తాగునీటి సౌకర్యం కల్పించాలని మహిళలు కోరారు.

జైబాపు, జై భీమ్, జైసంవిధాన్ యాత్ర

పాలకుర్తి: మండలంలోని ఈసాలతక్కళ్లపల్లిలో బుధవారం జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గట్ల రమేశ్ పాల్గొన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటా తిరుగుతూ స్వాతంత్య్ర ఉద్యమంలో గాంధీజీ సేవలు, రాజ్యాంగం గురించి వివరించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్కారు బడికి కార్పొరేట్ కళ

- అమ్మ ఆదర్శ కమిటీలతో ప్రతీ పాఠశాలకు కొత్త హంగులు
- నేటి నుంచి బడులు ప్రారంభం



జూలపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను కొత్త హంగులతో ముస్తాబు చేశారు. అమ్మ ఆదర్శ కమిటీలను నియమించి, ముందస్తు అంచనాలతో నిధులు విడుదల చేశారు. పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్, పైకప్పులకు మరమ్మతు, ఫ్యాన్ల ఫిటింగ్, మధ్యాహ్నం భోజనం తర్వాత విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునేందుకు అవసరమైన నల్లాల ఫిటింగ్, రంగులు వేయడం లాంటి పనులు చేయించారు. అంతేకాకుండా ఇంగ్లీషు బోధనతో సర్కారు పాఠశాలలకు కార్పొరేట్ కళ వచ్చింది. పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధనపై అవగాహన కల్పించేందుకు, విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా ఐదు రోజులుగా ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రంలో ఉన్న బాలుర ఉన్నత పాఠశాలకు రూ.20లక్షలతో నిర్మిస్తున్న ప్రహరీ దాదాపు పూర్తి కాగా, పాఠశాలకు గేట్లు, బోర్డు ఏర్పాటు చేశారు. దీంతో సర్కారు బడికి కార్పొరేట్ కళ వచ్చింది.

అర్హులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన..

మండలంలో ఆరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, నాలుగు ప్రాథమికోన్నత, 14 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. ఒక ఆదర్శ విద్యాలయం, మరో కస్తూర్బా బాలికల విద్యాలయం ఉండగా వీటన్నింటిలో ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్నారు.

హాజరు పెంపే లక్ష్యంగా బడిబాట..

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక, హాజరు శాతం పెంచడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధనపై అవగాహన కల్పించారు. పాఠశాలల ప్రారంభమైన మొదటిరోజే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాం అందజేసేందుకు ఏర్పాట్లు చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి



సకల సౌకర్యాలు, హంగులతోపాటు కార్పొరేట్ స్థాయిలో ఇంగ్లిష్ మీడియంలో విద్యాబోధన చేస్తున్నాం. విద్యార్థులు ఈ అవకాశాన్ని విని యోగించుకోవాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి.

– సరస్వతి, ఎంఈవో, జూలపల్లి

ప్రమాదకరంగా టవర్



జూలపల్లి: మండల కేంద్రంలోని పాత తహసీల్దారు కార్యాలయం ఉన్న సమయంలో ఏర్పాటు చేసిన టవర్ ప్రమాదకరంగా మారింది. నూతన భవనంలోకి కార్యాలయాన్ని తరలించగా, టవర్‌ను ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో టవర్ తుప్పు పట్టి గాలికి పడిపోయే ప్రమాదం ఉందని చుట్టుపక్కలాన్న ఇళ్ల యజమానులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే టవర్‌ను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం



మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

పాలకుర్తి: రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేసి సంపన్నులను చేయడమే వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ లక్ష్యమని కేవీకే రామగిరిఖిల్లా శాస్త్రవేత్తల బృందం పేర్కొంది. పాలకుర్తి మండలం కుక్కలగూడుర్‌లో జాతీయ మాంసకృత్తుల, పౌల్ట్రీ విభాగం, కేవీకే శాస్త్రవేత్తల బృందం, మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా పంట ఉత్పత్తి, నేల ఆరోగ్యం, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, సైన్స్ ఆధారిత సలహాలు, వాతావరణ సూచనలు, పశు, మత్స్యశాఖ, సాంకేతికతతో నడిచే వ్యవసాయ ప్రోత్సాహ పద్ధతులు తదితర విషయాలపై వివరించారు. ప్రతీ రెండేళ్లకోసారి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఖరీఫ్, రబీ సీజన్లలో విత్తనాలు నాటేముందు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఐసీఏఆర్ డైరెక్టర్ డాక్టర్ ఎస్‌బి.బాబుడే, ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీరామకృష్ణ, డాక్టర్ బస్వారెడ్డి, పౌల్ట్రీ డైరెక్టర్ కన్నకి, కేవీకే హెడ్ డాక్టర్ శ్రీనివాస్, కిరణ్, వెంకన్న, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ శంకర్, పెద్దపల్లి ఏడీఏ శ్రీనాథ్, హార్టికల్చర్ అధికారి జ్యోతి, ఇఫ్కో ఏరియా మేనేజర్ బాలాజీ, మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్‌కుమార్, పుట్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, ఏఈవోలు శశిధర్, యోజన, సుష్మ పాల్గొన్నారు.

మంత్రి వివేక్‌కు సన్మానం



పుష్పగుచ్ఛం అందిస్తున్న బాబర్

జ్యోతినగర్: రాష్ట్ర మంత్రిగా నియమితులైన చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామిని ఐఎన్టీయూసీ జాతీయ సీనియర్ కార్యదర్శి, ఎన్టీపీసీ ఎన్‌సీసీ సభ్యుడు బాబర్ సలీంపాషా బుధవారం సన్మానించారు. మంత్రి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు భూమల్ల చందర్, తదితరులు ఉన్నారు.

అందుబాటులోకి రహదారి



నీరు తొలగించి రోడ్డును చదును చేసిన సిబ్బంది

జ్యోతినగర్: రామగుండం మున్సిపల్ అధికారులు ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు ప్రజల కోసం రహదారిని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఎన్టీపీసీ రామగుండం ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లో ఉన్న బస్‌షెల్టర్ వెనుక వైపు ఉన్న రోడ్డు నుంచి ప్రజలు వెళ్లాలంటే ఇబ్బంది పడేవారు. ఇటీవల కురిసిన వర్షానికి రోడ్డంతా నీటితో నిండిపోయింది. కాంగ్రెస్ నాలుగో డివిజన్ అధ్యక్షుడు బొడిగె భరత్ గౌడ్ ఎమ్మెల్యేను కలిసి సమస్య విన్నవించారు. దీంతో ఎమ్మెల్యే ఆదేశాలతో రోడ్డుపై నీటిని తొలగించి అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రజలు ఎమ్మెల్యేకు, మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇనుకొండ నరసింహారెడ్డి, సోంపల్లి సంపత్‌రావు, గుట్ట నాగరాజు, మద్రిపల్లి మారుతి, స్థానికులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా ఉంటా



ఎంపీని సన్మానిస్తున్న శంకర్

సుల్తానాబాద్: ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. బుధవారం ఆయన మంచిర్యాలకు వెళ్తుండగా సుల్తానాబాద్‌లో కార్యకర్తల ఆహ్వానం మేరకు ఆగారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు నీరటి శంకర్ ఆధ్వర్యంలో ఎంపీని సన్మానించారు. స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, అమీనుద్దీన్, ముస్తఫా, ప్రేమ్, శంకర్ ఉన్నారు.

మంత్రికి సన్మానం



మంత్రికి జ్ఞాపిక అందిస్తున్న రమేశ్

ధర్మారం: మండలంలోని నందిమేడారం మాజీ ఉపసర్పంచు కట్ట రమేశ్ ఆధ్వర్యంలో ఆ గ్రామ యువకులు బుధవారం రాష్ట్ర మంత్రి లక్ష్మణ్‌కుమార్‌ను సన్మానించారు. కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ నాయకులు రాజు, పవన్, మహేశ్ పాల్గొన్నారు.

మహిళలకు స్ఫూర్తి పురస్కారాలు

జ్యోతినగర్: సామాజిక సేవలో తమవంతు సేవలందించిన మహిళలు స్ఫూర్తి పురస్కారాలు అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో వసుంధర విజ్ఞాన వికాస మండలి వార్షికోత్సవం మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీకి చెందిన తెలంగాణ మహిళా మిత్ర స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యురాలు బిల్లా శ్రీదేవి, శ్రీసీతారామ సేవా సమితి సభ్యురాలు సరిత లక్ష్మి, శ్రీ సరస్వతి మహిళా చైతన్య కేంద్రం వెంగళ వెంకటరమణ సేవా స్ఫూర్తి పురస్కారాలు అందుకున్నారు. వసుంధర సంస్థ వ్యవస్థాపకులు మధుకర్ వైద్యుల, దేవీ లక్ష్మీ నర్సయ్య, గోలివాడ చంద్రకళ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఎలిగేడు: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చూడాలని మెడికల్ ఆఫీసర్ నిస్సీ క్రిస్టీనా అన్నారు. ఎలిగేడు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సీజనల్ వ్యాధుల నివారణ, హెల్త్ డిపార్ట్‌మెంట్‌తో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ యాకన్న, ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎంపీవో కిరణ్ పాల్గొన్నారు.

• పాఠశాలల పరిసరాలు శుభ్రంగా ఉండాలి

సుల్తానాబాద్: ప్రభుత్వ పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఎంఈవో రాజయ్య సూచించారు. మండల కేంద్రంలో పాఠశాలల శుభ్రతపై బుధవారం పారిశుధ్య కార్మికులకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సుల్తానాబాద్ హైస్కూల్ హెచ్ఎం రత్నాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

• సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

గోదావరిఖనిటౌన్: ధూప, దూప, నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రశాంత్‌నగర్‌లోని హనుమాన్ ఆలయంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ధూప, దీప, నైవేద్య అర్చకులకు అర్చక వెల్ఫేర్ బోర్డు ద్వారా రావాల్సిన ఫలాలు అందించడం కోసం సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ బ్రోచర్ విడుదల చేయడంతో క్షీరాభిషేకం చేసినట్లు వారు తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు నిట్టూరి సతీశ్‌శర్మ, ఉపాధ్యక్షులు వేటూరి శ్రావణ్‌కుమార్, ఆచార్యులు, జిల్లా నాయకులు రుద్రపట్ల సత్యనారాయణశర్మ పాల్గొన్నారు.

• ఐదో డివిజన్‌లో..

జ్యోతినగర్: సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ధూప, దీప, నైవేద్య అర్చకులు బుధవారం క్షీరాభిషేకం చేశారు. రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్ ప్రశాంత్‌నగర్‌లోని దేవాలయం ఆవరణలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ధూప, దీప, నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిట్టూరి సతీశ్ శర్మ, ఉపాధ్యక్షులు కాందూరి దామోదర చార్యులు, జిల్లా ఉపాధ్యక్షులు వేటూరి శ్రావణ్‌కుమార్ ఆచార్యులు, జిల్లా ముఖ్య నాయకులు రుద్రపట్ల సత్యనారాయణ శర్మ పాల్గొన్నారు.

• లారీ డ్రైవర్ చూపు సజీవం

కోల్‌సిటీ: గోదావరిఖని ఫైవింక్లయిన్ ఏరియాకు చెందిన దుబాసి శ్రీనివాస్(60) అనే లారీ డ్రైవర్ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు బుధవారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐబ్యాంకుకు దానం చేశారు. కుటుంబ సభ్యులకు అభినందన పత్రం అందజేశారు.

• ఎన్టీపీసీ సీఎస్సార్ సహకారంతో వైద్యశిబిరం

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు సీఎస్సార్ సహకారంతో రోహిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. కార్పొరేషన్ ఐదో డివిజన్ న్రరాశాలపల్లె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రోహిణి ఫౌండేషన్‌కు చెందిన వైద్యులు ప్రజలకు దంత, వైద్య పరీక్షలు చేశారు. కాంగ్రెస్ ఐదో డివిజన్ అధ్యక్షుడు ఈదునూరి రవి, పలువురు పాల్గొన్నారు.

• 'ఖని'లో మెగా ఉచిత వైద్య శిబిరం

గోదావరిఖనిటౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అడ్డగుంటపల్లిలోని ఆర్యవైశ్య భవన్‌లో యశోద హాస్పిటల్ వైద్యులు పేదలకు మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అంకాలజీ డాక్టర్ బల్మూర్ నివేదరావు, ఆర్థో డాక్టర్ సునీల్ దాచేపల్లి, హార్ట్ స్పెషలిస్టు, జనరల్ ఫిజీషియన్ డాక్టర్లు వైద్యసేవలు అందించారు.

• రోడ్డుకి ఇరువైపులా చెట్లకొమ్మల తొలగింపు

పాలకుర్తి: కన్నాల టోల్‌గేట్ నిర్వహణ సంస్థ హెచ్‌కేఆర్ ఆధ్వర్యంలో బుధవారం ఫోర్‌లైన్ రహదారికి ఇరువైపులా చెట్లకొమ్మల తొలగింపు ప్రక్రియ ప్రారంభించారు. మొదటిరోజు స్థానిక ధర్మారం క్రాస్‌రోడ్ నుంచి బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్ వరకు రహదారికి ఇరువైపులా రోడ్డును ఆనుకుని ఉన్న చెట్లకొమ్మలు, ముళ్లపొదలను తొలగించారు.

• పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలి

ఎలిగేడు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంఈవో నరేంద్రచారి అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల పరిశుభ్రత అనే అంశంపై మండలంలోని శానిటరీ వర్కర్స్‌కు వర్క్‌షాప్ నిర్వహించారు.

• కాంగ్రెస్ నుంచి బర్ల శ్రీనివాస్ సస్పెండ్

రామగిరి: మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రొడ్డ బాపు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీనివాస్ ఒక మహిళతో పాటు మరో వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో అతడికి షోకాజ్ నోటీసు జారీ చేసినా.. ఎలాంటి సమాధానం రాకపోవడంతో పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు శ్రీనివాస్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

• ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

పెద్దపల్లిరూరల్: విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని పెద్దపల్లి ఎంఈవో త్రిదండపాణి సురేంద్రకుమార్ కోరారు. జిల్లా కేంద్రంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాలలో పీఎస్, యూపీఎస్ హెచ్ఎంలు, ఉపాధ్యాయులకు, మధ్యాహ్న భోజనం కార్మికులకు, స్కావెంజర్లకు బుధవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

• ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన బోధన

కాల్వశ్రీరాంపూర్: నూతన విద్యా సంవత్సరం సందర్భంగా మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనంలో ఎంపీడీవో పూర్ణచందర్‌రావు బుధవారం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థుల కోసం ఉచిత యూనిఫాం పంపిణీ చేశారు.

భూభారతిని సద్వినియోగం చేసుకోవాలి



సుల్తానాబాద్: దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ బషీరొద్దీన్

సుల్తానాబాద్: రైతులు భూభారతిని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ బషీరొద్దీన్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం ఏర్పాటు చేసిన భూభారతి సమావేశంలో 187 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆర్ఐలు వినోద్, వినయ్, సుకుమార్, రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

అల్లూరులో..

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ 18వ డివిజన్ అల్లూరులో రామగుండం మండల రెవెన్యూ అధికారులు బుధవారం భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ దత్తు ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ ఈశ్వర్ కోటేశ్వరరావు, ఆర్ఐ సంపత్, సీనియర్ అసిస్టెంట్ శ్రీవాణి, డివిజన్ మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, కాలనీ పట్టణ అధ్యక్షుడు రాజేశ్, నాయకులు రాజు, చక్రపాణి, శ్రీనివాస్, రాయలింగు, రాజిరెడ్డి, కనకయ్య పాల్గొన్నారు.

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు వడ్కాపూర్‌లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో భారీగా దరఖాస్తులు వచ్చాయి. జూలపల్లిలో 29, వడ్కాపూర్‌లో 205 దరఖాస్తులు రైతుల నుంచి వచ్చినట్లు అధికారులు తెలిపారు. తహసీల్దారు స్వర్ణ, ఆర్ఐ భవానీప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన బీరప్ప ఉత్సవాలు



పూజల్లో కౌశికహరి దంపతులు

పాలకుర్తి: మండల పరిధిలోని ఈసాలతక్కళ్లపల్లిలో యాదవ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీరప్ప కమరాతి కల్యాణ మహోత్సవాలు బుధవారం ముగిశాయి. అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ కాంట్రాక్ట్ కార్మికసంఘం అధ్యక్షుడు కౌశికహరి, రామగుండం కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ కౌశికలత పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మాజీ వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, కార్మికసంఘం ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్, బత్తిని సతీశ్, సదానందంచారి, కుమార్, యాదవ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం



డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ సుందరీకరణలో భాగంగా బుధవారం చేపట్టిన ఓపెన్ డ్రైనేజీ పనులను కాంగ్రెస్ జిల్లా వైస్ పెరసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి, కాలనీ కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ చొరవతో కాలనీ అల్లూరు నుంచి ఇందిరానగర్, హెచ్‌పీ పెంట్రోల్ బంక్ వరకు ఉన్న దాదాపు 900 మీటర్ల ప్రధాన ఓపెన్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్, జక్కుల దామోదర్‌రావు, యాదగిరి తిరుపతి, మార్క రాజు, చక్రపాణి, రాములు, తిరుపతిరెడ్డి, ఓదెలు, శంకర్, సారయ్య నాయక్ పాల్గొన్నారు.

అంతర్గాంలో వెలుగు చూసిన హనుమాన్ రాతి విగ్రహం



రామగుండం: అంతర్గాం మండల కేంద్రంలోని ఓ మురుగు నీటి కూపంలో భారీ బండరాయి బోర్లపడి ఉండడాన్ని స్థానికులు గమనించారు. బండరాయిని ఐక్యవేదిక నాయకుల సాయంతో పైకి లేపి చూడగా హనుమాన్ చిత్రాన్ని చెక్కి ఉంది. ఆ హనుమాన్ రాతి విగ్రహం సమీపంలోని ముళ్లపొదలను తొలగించి, మట్టి పోయించి చిన్న షెడ్ నిర్మించి భక్తులు పూజలు చేసుకునేలా సౌకర్యం కల్పించాలని బుధవారం అంతర్గాం తహసీల్దార్ తూం రవీందర్‌పటేల్‌కు వినతిపత్రం అందజేశారు. బీజేపీ మండల ప్రతినిధి బోడకుంట సుభాష్, లోకనాథం, మల్లారెడ్డి, మల్లేశ్, ఆకుల హరీశ్, మాడ ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు ఉన్నారు.

కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



కార్యవర్గ జాబితా అందిస్తున్న బీఎంఎస్ నాయకులు

జ్యోతినగర్: స్టేట్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ (బీఎంఎస్)అనుబంధ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ నియామక పత్రాన్ని ఎన్టీపీసీ రామగుండం హెచ్‌ఆర్ అధికారి ప్రవీణ్ కె.చౌదరికి అందించారు. గత యూనియన్ కమిటీని రద్దు చేసి కొత్త కమిటీని రాష్ట్ర కార్యదర్శి కంది శ్రీనివాస్‌గౌడ్ నియమించినట్లు తెలిపారు.

ఎన్నికైన కార్యవర్గం..

ప్రెసిడెంట్‌గా సాగర్ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా త్రిదండపాణి శ్రీనివాస్, జనరల్ సెక్రటరీగా గొళ్లూరి పురుషోత్తం, డిప్యూటీ జనరల్ సెక్రటరీ హరి రాజిరెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ లెక్కల పవన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కంద లోకనాథంతో పాటు పలువురిని ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

కుమ్మరికుంటలో గోమాత పూజలు



గోమాతకు పూజ చేస్తున్న గ్రామస్తులు

జూలపల్లి: మండలంలోని కుమ్మరికుంటలో ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని గోసేవా సమితి ఆధ్వర్యంలో రైతులు, గ్రామస్తులు గోపూజ చేశారు. స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో గోమాతకు పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కామరాజు, ప్రాంత గోసేవా ప్రముఖ్ వెంకట నివాస్, దిడ్డి శంకరయ్య, సాదుల రాజయ్య, కుంట రాజేశ్వర్‌రెడ్డి, ఆవుల శ్రీనివాస్, తమ్మడవేని మధుకర్, ఆవుల అనిల్, మంద మల్లేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.